RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 04 సంచిక: 04 పేజీలు: 12 మంగళవారం10 జూన్ 2025

## జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్

## స్పందించిన జగన్



ప్రజా గొంతుక డెస్క్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ పై ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ స్పందించారు. 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టును అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని కూటమి సర్కార్ పతాక స్థాయికి తీసుకెళ్లిందని ఫైర్ అయ్యారు.పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్గా మారిపోయిందని ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని ఆరోపించారు. ఏడాది కాలంగా చంద్రబాబునాయుడు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా కుట్రలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

## సిట్ ఆఫీసుకు ప్రభాకర్ రావు..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి హాట్ టాపిక్గా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్లోని ప్రత్యేక విచారణ బృందం ఎదుట సోమవారం హాజరయ్యారు.వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక బృందం ఆయనను ప్రశ్నిస్తోంది. ఈ విచారణలో ప్రభాకర్ రావు ఎలాంటి వెల్లడి చేస్తారన్నది ఇప్పుడు రాజకీయ, పోలీస్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## మోడీ 3.0కి ఏడాది పూర్తి



ప్రజా గొంతుక డెస్క్ ప్రజాసేవలో మోడీ 3.%ూ%కి ఏడాది పూర్తి అయిందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ ఏడాది కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం, ప్రజలతో, అనేక సంఘాలతో మమేకం అవడం, సమస్యలను పరిష్కరించడం సంతృప్తినిచ్చిందని ప్రకటించారు.దేశంలోని ప్రతి పౌరుడి సంక్షేమం, సాధికారత కోసం భారత ప్రభుత్వం రూపొందించిన విధానాలను అమలు చేసే బాధ్యత నాకు దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. మొక్కవోని దీక్షతో, మరింత దృఢ సంకల్పంతో ప్రజా సేవకు అంకితం అవుతానని పునరుద్ఘాటిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, సాధికారత కోసం నా ప్రయాణం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## చిన్నస్వామి స్టేడియం తరలించేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ తొక్కిసలాట ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. ఇప్పుడు ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.



ఈ స్టేడియాన్ని మరో ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, బెంగళూరు క్రికెట్ స్టేడియాన్ని మార్చడంపై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రమాదం తనను వ్యక్తిగతంగా చాలా బాధించిందని, ప్రభుత్వం ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఆలోచిస్తోందని, ఈ స్టేడియాన్ని వేరే చోటికి తరలించనున్నట్లు తెలిపారు.కర్ణాటక ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇది ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగకూడని ప్రమాదం అని అన్నారు. ఈ ఘటన తనను, ప్రభుత్వాన్ని బాధించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కేసులో ఐదుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## మూడు నెలల రేషన్ పంపిణీ గడువు పొడిగింపు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఈనెల 30వరకు రేషన్బియ్యం పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ మూడు నెలలకు పంపిణీకి సంబంధించిన సన్నబియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని,అన్ని దుకాణాలు గడువు వరకు తెరచి ఉంటాయని వెల్లడించిందిఇటీవల ఆనెల 15వరకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనే ప్రచారం అవాస్తమని ప్రజలు వాటిని నమ్మవద్దని లబ్దిదారులందరికి పంపిణీ జరుగుతుందని తెలిపింది.ఈసందర్భంగా అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లు తాజా షెడ్యూల్ను స్పష్టంగా దుకాణాల వద్ద ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించేందుకు డీలర్లు తగిన సమాచార మాధ్యమాల ద్వారా వివరాలు తెలియజేయాలని సూచించింది

## కాళేశ్వరం కమిషన్ ఎదుట హరీష్ రావు విచారణ

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు విచారణ జరిగింది.తుమ్మిడి హట్టి వద్ద చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్ట్కు డిజైన్ చేసి ఎందుకు మార్చాల్సి వచ్చిందని కమిషన్ ప్రశ్నించింది. దానికి సుదీర్ఘమైన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు మాజీ మంత్రి. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు సంబంధించిన డిజైన్ను తయారు చేసి పనులను కూడా ప్రారంభించిందని తెలిపారు. అయితే పనులను ప్రారంభించిన సమయంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పిందని, ఆ సమయంలో మహారాష్ట్రలోనూ, తెలంగాణలోనూ, సెంట్రల్లో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందన్నారు.



2

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం10 జూన్ 2025

# కెసిఆర్ గత 10 ఏండ్లలో మీరు ఇచ్చిన హామీలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక:బి ఆర్ఎస్ పార్టీ ఇలాంటి హామీలు మీరు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి, అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చి వాటిని అమలు చేయని చరిత్ర మీది అన్న విషయం మీరు మర్చిపో య్యారేమో కానీ, ప్రజలు గుర్తు పెట్టుకున్నారు.కనుకనే గత ఎన్నికలలో ఓటు అనే ఆయుధం తో మీకు సరైన గుణ పాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఇచ్చారు. అన్న సంగతి మరిచరా అధికారం పోయింది అన్న అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేసి ప్రజల దృష్టిని మరలించాలని చేస్తున్న నీ ప్రయత్నం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు కెసిఆర్ ఎందుకంటే మీరు గత 10 సంవత్సరా లలో మీ అబద్దాలు విని ప్రజలకు అలవాటైంది కనుక మీ మాటలు ఏమాత్రం నమ్మానే నమ్మరు అన్న సంగతి మీకు కూడా తెలుసు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే ముఖ్య మంత్రి రేవంత్ చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఇలా అసత్యలను మాట్లాడుతున్నారు.నిన్నటి సభలో దేశంలోనే మొదట ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రము తెలంగాణ ఈ ఎస్సీ వర్గీకరణ పై నీ అభిప్రాయం ఏమిటో చెప్పలేదు ఎందుకు? బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికలలో 42% రిజర్వేషన్ లు కల్పించాలని బిల్ తీసుకొచ్చింది దీనిపైన మీ స్టాండ్ ఏందో, మీ అభిప్రాయం ఏమిటో చెప్పలేదు.కాబట్టి మళ్ళీ అధికారం కోసం ప్రభుత్వం మీద లేనిపోనీ నిందలు వేయడానికే తప్ప మరొకటి కనపడడం లేదు నిన్నటి సభలో కెసిఆర్ గారి ప్రసంగం లో, కాబట్టి రాష్ట్ర ప్రజలు ఇలాంటి అసత్యలను, అబద్దాలు నమ్మకండి అని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్దకల్ వినోద్ కుమార్ తెలియపరచారు.

# ముదిరాజ్ సంఘం సమావేశం



ప్రజా గొంతుక జూన్ 9 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండ ఐబి దగ్గర ముదిరాజ్ సంఘం దేవరకొండ అధ్యక్షుడు నాగయ్య సమావేశంలో నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు మంత్రివర్గంలో చోటు కల్పించడం దేవరకొండ ముదిరాజ్ సంఘం హర్షం వ్యక్తం చేసింది అలాగే మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకున్నారు అలాగే ముదిరాజులను బీసీ నుంచి బీసీలకు మార్చినట్లయితే ముదిరాజ్ బతుకులు బాగుపడతాయని వారి పిల్లలకు రిజర్వేషన్లు జాబులు కూడా వస్తాయని కావున తక్షణమే ముదిరాజులను. బిసి. డి నుంచి బిసి. లోకి మార్చాలని వారు కాంగ్రెస్ పార్టీ కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నాయకుడు జింకలు లింగయ్య మండల అధ్యక్షుడు తూట్పల్లి శీను పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్ దేవరకొండ పట్టణ కోశాధికారి శీను జింకల మధుగారు పంగా శీను పుట్టాం శీను నీల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అయ్యప్ప స్వామి 10 వ వార్షిక బ్రహ్మోత్సవాలు






ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో దేవాలయ కమిటీ వారు కరపత్రిక విడుదల చేయడం జరిగింది తేదీ జూన్ 10, 11, మంగళ బుధవారం రోజులలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి పదవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. కార్యక్రమాలు పదవ తేదీ ఉదయం సుప్రభాతం గోపూజ గణపతి పూజ స్వస్థ పుణ్యాహవాచనం ధ్వజారోహణం తదుపరి దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు తదుపరి తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ మరియు సాయంత్రం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము అదేవిధంగా పదకొండవ తేదీ బుధవారము ఉదయం సుప్రభాత సేవ ఏడు గంటల 30 నిమిషాలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు హోమము 11 గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,మరియు సాయంత్రం 6 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు, మహా పడిపూజ భజన కార్యక్రమం తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈ రెండు రోజుల బ్రహ్మోత్సవాలకు అయ్యప్ప భక్తులు దాతలు చౌటుప్పల పట్టణ మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము ఈరోజు కరపత్రిక విడుదల కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మోగుదాల రమేష్ గౌడ్ సురవి నరసింహా గౌడ్,తిరందాసు జగన్, ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్, కర్నాటి శ్యాం కుమార్, బొడ్డు రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి ఆంజనేయ చారి కాసోజు మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రగాఢ సానుభూతి తెలియజేసిన...

# అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామానికి చెందిన పుట్టపోగుల చిన్న నాగన్న అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి నివాళి అర్పించి ,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే గారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా సోమవారం పెద్దొడ్డి,మల్దకల్ గ్రామాలలో 6వ తరగతి విద్యార్థిని,విద్యార్థుల ప్రవేశాల కొరకు వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత,కమిటీ సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుశభ,వరలక్ష్మి,రమణమ్మ,జాకీర్‌హుస్సేన్,నాగేశ్వరరావు,ప్రదీప్,లోకేశ్వరి,మంజుల,సాయి,మాధవీలత,అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో ఉన్న1వ వార్డులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బొడిగె లింగస్వామి కవిత కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమీ పూజ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సుక్క సంగీత,మాజీ ఎంపిటీసీ రామచంద్రం,బిల్ కలెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ దేవలమ్మ నాగారం లో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మండల విద్యాధికారి గురువారావు,పాఠశాల అభివృద్ధి కి సహకరిస్తున్న విష్ణుమూర్తి దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,పిఎస్ హెచ్ ఎం నర్సింహా రెడ్డి,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొండ ధనలక్ష్మి, రామాలయం చైర్మన్ మనోహర్ హాజరైనారు.మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ మన ఊరు పిల్లలందరిని మన ప్రభుత్య పాఠశాలలలో చెర్పించి, ప్రభుత్య పాఠశాలలను బలోపేతానికి కృషి చేయాలనీ కోరారు,వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ఈరోజు పెద్ద,పెద్ద స్థాయిలో ఉన్న వాళ్ళందరూ ప్రభుత్య పాఠశాలలలో చదువుకొని పైకి వచ్చిన వారేనని,కావున మీరు మీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని గ్రామ ప్రజలను కోరారు,సోమవారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొండ ధనలక్ష్మి కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేశారు.అదేవిదంగా కొంత మంది తల్లితండ్రులు వారి పిల్లలను ఎచ్ ఎస్ /పి ఎస్ లలో అడ్మిట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాసాల జంగయ్య,పన్నాల రాజురెడ్డి, సిలివేరు రమేష్,పున్న యాదగిరి,పులిగిల్ల రామచారి,పెంబల్ల యదయ్య,ఆదిములం శ్రీను, దేవరపల్లి వెంకటేశం,ఉబ్బికార్ జ్ఞానేశ్వర్,జెనిగల శ్రీశైలం,పులిగిల్ల లక్ష్మన్ చారి,పినింటి నవీన్ రెడ్డి,బిట్టు రాము,గట్టు సాయి గ్రామ యువకులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్స్,ఆశ కార్యకర్తలు మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా



ప్రజా గొంతుక న్యూస్ జూన్ 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్( కొత్తగూడెం) మానవత్వాన్ని చాటుకుంటూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచింది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. కోవిడ్-19 బారిన పడి మరణించిన కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తీకి చెందిన సివిల్ విభాగం కాంట్రాక్టు కార్మికుడు కొదురుపాక శ్రీనివాస్ కుటుంబానికి సింగరేణి సివిల్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు సోమవారం రూ. 15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేశారు.కార్పొరేట్ సివిల్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో, సివిల్ డీజీఎం పి. రాజశేఖర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ఉపాధ్యక్షులు కె.డబ్ల్యూ. క్రిస్టఫర్ చేతుల మీదుగా దివంగత శ్రీనివాస్ సతీమణి కొదురుపాక రాజకుమారి, వారి కుమారుడికి ఈ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా, సింగరేణి అధికారులు మరియు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కోవిడ్ మహమ్మారి ఎందరో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిందని గుర్తుచేశారు. అలాంటి క్లిష్ట సమయంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందిస్తుందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సివిల్ పిట్ సెక్రటరీ జె. రమేష్, ఐ.ఎన్.టి.యూ.సీ. నాయకులు పీతాంబరం, శ్రీనివాస్, ఆఫీస్ స్టాఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ మానవతా దృక్పథంతో కూడిన చర్యపై స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. సింగరేణి సంస్థ, కార్మిక సంఘాల సమన్వయంతో చేపట్టిన ఈ సహాయం కొదురుపాక శ్రీనివాస్ కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బోయ దేవేందర్ సుర్వి నరసింహా గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతొ సందగల్ల రాజు కు సీఎం రిలీఫ్ ఫండ్ 30,000 రూపాయలు చెక్కు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్పునూరి లింగస్వామి గౌడ్,సోషల్ మీడియా రాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## నిరుపేద కుటుంబానికి అండగా
## నిలిచిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 9 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొత్తపేట గ్రామానికి చెందిన సుందు స్వామి యొక్క ఆడపడుచు నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు పెండ్లికీ వారి తోచినంత ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసిన బీసీ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.ఈ కార్యక్రమంలో బండారి సాయికిరణ్ ఈరన్, నరసింహులు, కుమ్మరి నాగరాజు, రెడ్డిపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నీ
## కలిసిన బిజెపి నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్బిజెపి చౌటుప్పల్ నాయకులు కలిసి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను రెండవసారి ఎంపీగా ఎన్నికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజున కరీంనగర్ క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్,గట్టు మొగలయ్య ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.



## మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీకి మంత్రిగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కుందూరు
## జైవీర్ రెడ్డికి వినతి పత్రం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్:09

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ కి మైనార్టీ విభాగం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహియొద్దీన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగినది,మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీకి మంత్రిగా అవకాశం కల్పించాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి మంత్రిగా అవకాశం కల్పించాలని కోరినారు, ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అన్వరుద్దీన్, మైనార్టీ నాయకులు.జానీ మియా, హైమద్ అలీ, అక్బర్, అమీర్ అలీ, షరీఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు

## నడిగడ్డ సాహిత్య వేదిక
## లోగో ఆవిష్కరణ...

**– ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగల రంజిత్ కుమార్,**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ చేతుల మీదుగా ఈ లోగో ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాహిత్యం ప్రజలను సమాజాన్ని చైతన్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందనిఒక సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అనీ రేపటి జ్ఞాన సమాజం ఖచ్చితంగా అక్షరంతోనే సాహిత్యంతోనే సాధ్యం అవుతుందని అన్నాడు.ఈ సంస్థ తెలంగాణ వ్యాప్తంగా మంచి కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశాడు.ఈసంస్థవ్యవస్థాకులుఅవనిశ్రీ,వామనపల్లి రంగస్వామి కు అభినందనలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు,విష్ణు,ప్రేమ్రాజు,రాముడు,శాంతన్న,గోపాల్,లక్ష్మణ,నాగేష్,వీరన్న,గోవింద్,దొడ్డెన్న ,పవన్,తదితరులుపాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభోత్సవం”

### కార్యక్రమంలోపాల్గొన్ననాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్ :09

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలకేంద్రంలో”ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభోత్సవం”కార్యక్రమంలో మండల ప్రజలు,వైద్యులు మరియు సిబ్బంది,ప్రభుత్వ అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



## ఏడుపాయల వన దుర్గ మాత ని
## దర్శించుకున్న హీరో నరేష్



ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 9)పాపన్నపేట మండలంలోని ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాతను ప్రముఖ సినీ నటుడు నరేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయనకు ఆలయ అర్చకులు సిబ్బంది స్వాగతం పలికారు అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, అమ్మవారి దయతో తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని ఆయన ఆకాంక్షించారు ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారి దర్శనం ఎంతో సంతృప్తి ఇచ్చిందని హీరో నరేష్ అన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్య లను పరిష్కరించాలి:

### టీపీయస్ డి ఎఫ్ జిల్లా సెక్రటరీ గుండగోని సతీష్ గౌడ్..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి ల జెఎసి కార్యాచరణ లో భాగంగా సోమవారం గుర్రంపోడు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో పి మంజుల కి పంచాయతీ కార్యదర్శిల 15 సమస్యలతో కూడిన వినితి పత్రం ను పంచాయతీ కార్యదర్శి లతో కలిసి జి. సతీష్ గౌడ్ అందజేశారు. గత 16 నెలల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి గ్రాంట్ రాకున్నా కూడా పంచాయతీ కార్యదర్శిలు తమ జీతాల నుండీ ఖర్చు చేయడం జరుగుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ జీతం నుండి ఖర్చు పెట్టుకోరిని తెలియజేశారు . డబ్బులు పెట్టాలేక కార్యదర్శులు అప్పుల పాలూ అవుతున్నారు గ్రామములో ప్రతి యొక్క పనిని పంచాయతీ కార్యదర్శిలు చిత్త శుద్ధితో పని చేస్తున్నారు. ఇప్పటి కైన పంచాయతీ కార్యదర్శుల సమస్యలనీ ప్రభుత్వం పట్టించుకోని పెండింగ్ బిల్లులు చెల్లించి , గ్రాంట్ విడుదల చేయాలి అని కొరినారు. సమస్యలు పరిష్కారం కాకపోతే సమస్త పంచాయతీ కార్యదర్శిలు కూడా సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా వున్నాము అని తెలియజేశారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీశైలం, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షమాచారి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మల నాగరాజు,మాజీ ఎంపీటీసీ గంజి జంగయ్య, మాజీ వార్డ్ మెంబర్ కాసుల బాధ నరసింహ పాల్గొనడం జరిగింది.

## యూరియా వాడకం తగ్గించండ

### రైతులను కోరిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



ప్రజా గొంతుక న్యూస్ జూన్ 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధిక దిగుబడి కోసం రైతులు విరివిగా వాడుతున్న యూరియాపై కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని వేమచంద్రాపురం గ్రామంలో నిర్వహించిన ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’ కార్యక్రమంలో భాగంగా, కేవీకే సమన్వయకర్త డా. వి. లక్ష్మీనారాయణమ్మ యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు.డా. లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ, యూరియా వినియోగం తగ్గించకపోతే ప్రభుత్వం సబ్సిడీని తొలగించే ఆలోచనలో ఉందని, అదే జరిగితే సాగు ఖర్చులు గణనీయంగా పెరిగి రైతులపై మరింత భారం పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులు ఒకేసారి యూరియాను పొలాలకు వేయడం వల్ల మొక్కకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదని ఆమె తెలిపారు. దీనికి బదులుగా, యూరియాను 3 నుండి 4 దఫాలుగా, కొద్ది కొద్ది మోతాదులో వేయడం వల్ల మొక్కకు పోషకాలు సమర్థవంతంగా అంది, యూరియా వృథా తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, మండల వ్యవసాయ అధికారి రాకేష్, విస్తరణ అధికారిణి శ్రీమతి నవ్య, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. యూరియా వాడకం తగ్గించడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉండటమే కాకుండా, పర్యావరణ సమతుల్యత కూడా కాపాడబడుతుందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. రైతులు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని సూచించారు. ఇది దీర్ఘకాలంలో రైతులకు, భూమికి మేలు చేస్తుందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యూరియా వాడకంలో మార్పులు తీసుకొచ్చి, రైతులు ఆర్థికంగా లాభపడాలని కేవీకే శాస్త్రవేత్తలు ఆకాంక్షించారు.మీరు రైతులు యూరియా వాడకం తగ్గించడానికి ఇంకేం చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు?

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ కి
## వినతి పత్రం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన 10 మంది నిరుపేద దళిత రైతులు కుర్తి రావుల చెరువు గ్రామ శివారుకు సంబంధించి పొలాలకు వెళ్లడానికి గ్రామ పొలాల నుండి మల్దకల్ వరకు నక్ష బండ్ల బాట ఉన్నది, కానీ మా గ్రామానికో ఒక భూస్వామి మా పొలాలకు వెళ్లే బండ్ల బాటను అక్రమంగా కబ్జా చేసుకుని మమ్ములను కులం పేరుతో దూషిస్తూ, కుల వివక్ష చూపుతూ, బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతూ మమ్ములను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాడనీ నక్ష బాట కబ్జా చేసుకున్నా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అని ఇబ్బంది పెడుతున్నాడు. మాకు తహసిల్దార్ కార్యాలయం నుండి మండల సర్వేయర్ నిర్ధారణ చేసి ఒక నక్ష బాట ఉందని ధ్రువీకరణ పత్రం కూడా మాకు ఇవ్వడం జరిగింది కానీ కావాలనే మేము దళితులమని వీరు ఏమిచేస్తారులే అని ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు మేము తక్కువ అనే ఒక ఆలోచనతోటి వివక్ష చూపిస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు కావున చట్టపరమైన చర్యలు తీసుకొని మా పొలాలకు వెళ్లడానికి నక్ష బాట దారి సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అమృత్, యేసేపు, దావీదు సామెల్ సుధాకర్ బొజ్జన్న ఏసేపు బాబు జైపాల్ తిమ్మన్న పెద్ద తిమోతి ఆనందం తదితరులు పాల్గొన్నారు

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి....
## అదనపు కలెక్టర్ డి.వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన ఖతీజా బేగం సింగరేణి భూసేకరణ కింద సర్వే నెంబర్ 207 లో ఉన్న తన కోల్పోయిన భూమికి అవార్డు రాలేదని, జాయింట్ సర్వే చేయించి అవార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ జి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం భోజం పేట గ్రామానికి చెందిన కే.సాయి కృష్ణ తన తండ్రి కే.రమేష్ 2019 సంవత్సరంలో మరణించాడని తన తండ్రి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి ఏళ్లు తనకు బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన టి.ఎం.మల్లయ్య కుమారులు స్వామి, మల్లేష్ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే దారిని కబ్జా చేస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకో తహసిల్దార్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 10 జూన్ 2025

# ఆశ్రమ పాఠశాలలోనే మీ పిల్లల బంగారు భవిష్యత్తు

**కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల 4వ,రోజు బడిబాట.**

**గత 10సం"రాల నుంచి మండల టాపర్లు మా పాఠశాల విద్యార్థులే.**

**ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లిలో మీ పిల్లల్ని చదివించాలి.**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్.**



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ ఆధ్వర్యంలో 4వ రోజు ప్రొపెసర్ ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులతో కలిసి వివిధ గ్రామాలలో,తండలలో నిర్వహించినారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు.సోమవారం చౌడాపూర్, కుల్కచర్ల, మహమ్మదాబాద్ మండలాల కేంద్రంలోని చెంచు,ఎస్సీ,బిసి కాలనీలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశామన్నారు. బడిబాట ఫ్లెక్సీలతో గ్రామ వీధుల్లో మా అధ్యాపకులు బడిబాట నిర్వహించారు.అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల హాస్టల్ సౌకర్యాలతో కూడిన కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ ఆశ్రమ విద్యా, క్రీడా సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకుల చేత శాస్త్రీయ విద్యా విధానంలో బోధన చేయిస్తున్నామని అన్నారు.బడీడు పిల్లల్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడాలని, ఫీజుల రూపంలో చెల్లించే డబ్బును పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని,దానికి ఉదాహరణ తామేనన్నారు.అన్ని హంగులతో ఉన్న హాస్టల్ వసతులు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో మీ పిల్లల్ని చేర్పించి, ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను పొందాలని పిల్లల తల్లిదండ్రుల్ని కోరారు. ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్ని అందంగా,ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారని,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు చదువులో అత్యుత్తమ ఫలితాలు గత 10 సం " రాల నుండి మా పాఠశాల విద్యార్థులే సాధిస్తున్నారని కొనియాడారు.ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సన్న బియ్యంతో కూడిన మంచి భోజనం వారంలో 4 రోజులు గుడ్డు,అరటి పండ్లు,మంచి భోజనం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని స్టడీ అవర్,స్లిప్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా నర్సును నియమించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల యూనిపామ్,షూజ్, చెప్పులు,దుప్పట్లు,కార్పెట్లు, ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు ప్రభుత్వమే అందిస్తుందని తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, రాజు,చందర్,హరిప్రసాద్,పాండు, బాల్ రాజు,ఘంటసాల పెంటయ్య,హన్మ్య,పురుషోతం,రాజా,రాము,బాల్య ఉన్నారు.

# కాంగ్రెస్ సర్కారులో రోడ్లకు మహర్దశ.

**- ప్రతి నిరుపేదకు ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నాం**

**- 12.97 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం లో సోమవారం ఓదెల గ్రామం నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డి.ఎ.ఎఫ్.టీ ద్వారా ?12 కోట్ల 75 లక్షల రూపాయల నిధులతో డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన, ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నుండి డి 86 కెనల్ వరకు సి.సి రోడ్డు నిర్మాణం కోసం ?10 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసి అనంతరం అంగన్వాడీ భవన నిర్మాణం కోసం ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్ నిధుల ద్వారా ?12 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపనలు చేసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో రేషన్ షాపు ప్రారంభించారు, ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల పట్టాలు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఓదెల మండల కేంద్రం నుండి పెగడపల్లి వరకు 12 కోట్ల 75 లక్షల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఓదెల నుండి మల్లికార్జున స్వామి దేవాలయం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం కు 10 కోట్లు నిధులు వెచ్చించి ఏర్పాటు చేస్తాను అన్నారు. కొమురె, భీమారపల్లె మల్లికార్జున స్వామి దేవాలయం వరకు రెండు కోట్లతో ఫార్మేషన్ కూడా చేయడం జరిగిందన్నారు. రెండు కోట్లతో జీలకుంట, భీమారం, చిన్న కొమురే వరకు బీటు రోడ్ కూడా మంజూరు చేసుకోవడం జరిగిందని త్వరలో ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు మానేరు నీరు త్రాగించేందుకు 90 లక్షల నిధులతో రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణం కూడా ప్రారంభిస్తామన్నారు. కాల్వ శ్రీరాంపూర్ నుంచి పోత్కపల్లి వరకు బీటీ రోడ్ 25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని పనులు కూడా జరుగుతున్నాయి అన్నారు. ప్రస్తుతం పైపులన్నీ డ్యామేజ్ కావడం వలన నీరు రాక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మిషన్ భగీరథ పనులలో భాగంగా పనులు పూర్తి చేయిస్తానన్నారు. నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సంపును మంజూరు చేయించాను అన్నారు. గత ప్రభుత్వంలో రైతుల పండించిన వారి ధాన్యంలో ధాన్యం కటింగ్ పేరా నిలువునా దోచుకున్నారని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత గింజ కటింగు లేకుండా వరి ధాన్యం అందిస్తానని మాట ఇచ్చి ఆ మాట ప్రకారం ఈ నియోజకవర్గంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు. రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం సన్న వడ్లకు బోనస్ పడుతుంది అన్నారు. ఈ వారం రోజుల్లో ఈ వేసవిలో పండించిన సన్న వడ్లకు మన నియోజకవర్గంలో 31 కోట్లు రైతుల ఖాతాలో జమ అయితాయి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ఓదెల, పిట్టలఎల్లయ్యపల్లి గ్రామాలల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గురు పోయడం జరిగింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రేషన్ షాపులలో సన్న బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు దిగివచ్చి వారే సీడ్ వరి విత్తనాలు ఇవ్వడంతో పాటు కంపెనీ వారి హార్వెస్టింగ్ చేసి గతం ఉన్న ధర కంటే సుమారు 1000 నుంచి 2000 రూపాయలు ఎక్కువ పెట్టి రైతుల వద్ద నుంచి సీడ్ వరి ధాన్యం తీసుకుంటున్నారు అన్నారు. ఓదెల మండలంలోని అన్ని గ్రామాల్లో నిధులు వెచ్చించి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, డైరెక్టర్లు, చింతం కుమారస్వామి, నాయకులు చీకట్ల మొండయ్య, పడాల రాజు, అంబాల కొమురయ్య, కట్కూరి సమ్మిరెడ్డి, పిట్టల రవికుమార్, యాదగిరి సమ్మయ్య, రెడ్డి రజనీకాంత్, బోడకుంటే చిన్నస్వామి, శంకర్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, గడిగొప్పుల సంతోష్, గోపు నారాయణరెడ్డి, చొప్పరి రాజయ్య, రాజేశం, నోముల సాగర్ రెడ్డి, పందెన, క్యాతం వెంకన్న. పిట్టల నర్సింగం మాజీ. సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి అన్న కి

హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు,

మూసేటి కిష్టయ్య పాపన్నపేట మండలముదిరాజ్ సంఘం అధ్యక్షులు



ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 9)నిబద్ధతకు, కృషికి లభించిన గొప్ప గుర్తింపు ఈ నూతన బాధ్యతను మీరు సమర్థవంతంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింతగా తోడ్పడతారని ఆశిస్తున్నాను. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఇది మీకు ఒక అద్భుతమైన అవకాశం. మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం వరించాలని, ప్రజాసేవలో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో మీరు మరిన్ని పదవులు చేపట్టాలని మన స్ఫూర్తిగా కోరుకుంటు మీబుడిమే సత్యనారాయణ, రమణయ్య, నిరుడి సాయిలు, కోరబోయిన నర్సింలు, చింతకుంట చంద్రయ్య, నీరుడి సత్యం, పుట్టి కిరణ్, జిగణేష్.

## యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలి...

సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం రామగుండం (గోదావరిఖని)లోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ మాసం నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140 మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అగ్ని వీర్ క్యాంపు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. గత 2 నెలలుగా శిక్షణ శిబిరంలో అలవర్చుకున్న క్రమ శిక్షణ జీవితంలో కొనసాగించాలని కలెక్టర్ యువతకు సూచించారు.రాబోయే రోజుల్లో జరిగే అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును విద్యార్థులలో పెంపొందించాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సోమవారం రోజున చౌటుప్పల పురపాలిక కేంద్రంలో బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ మరియు శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారములను చౌటుప్పల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాన దీప్తి పురస్కారములను అందజేయడం జరిగినది.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మోడల్ స్కూల్ లలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం జరిగినది.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను తమ అనుకూలంగా మలుసుకొని ప్రతిభ ను ప్రదర్శించాలన్నారు. చిన్నతనం నుండి చదువులపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థానాలు పొంది పుట్టిన జన్మభూమికి పేరు తేవాలన్నారు.అందుకొరకు సమున్నత వ్యక్తిత్వమును సౌశీల్యమును పెంపొందించుకోవాలన్నారు. ఆకర్షణలకు దూరంగా ఉండి మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు. శ్రీ బడుగు రామస్వామి కమలం ఫౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు పై శ్రద్ధ తగ్గించి సహజ మేధస్సు పెంపొందించుకోవాలని అన్నారు.శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి గౌడ్ మాట్లాడుతూపల్లెల నుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని దాని కొరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి ఉచిత అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు వెంకటాచారి పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన

పాఠశాల చైర్మన్ శ్రీలత జంగయ్య. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):






వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.బడిడు పిల్లలు పాఠశాలలో చేరాలని పాఠశాల చైర్మన్ శ్రీలత జంగయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఉన్నత అధికారులు అందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత పదవులు పొందారని తెలిపారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,గ్రామ మహిళా సంఘాల ఉపాధ్యక్షురాలు రాములమ్మ, మరియు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుడు చింతకాయల అనంతయ్య,మత్స్య సహకార సంఘం వికారాబాద్ జిల్లా డైరెక్టర్ బసప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ మిత్రుడి పెళ్లి వేడుకలో పాల్గొన్న తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:09



నల్లగొండ జిల్లా బ్యూరో షేక్ షాకీర్ యొక్క సతీమణి యొక్క మిత్రుడు అనాజీపురం వాస్తవ్యులు కృష్ణ. ప్రియాంక ల వివాహ వేడుక సూర్యాపేటలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు 08.06.2025 రోజున జరింగింది వివాహ వేడుకలో పదవ తరగతి పూర్వ విద్యార్ధిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,హాజరయి నూతన వధూ వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు,ఉపాధ్యాయులు, శ్రీధర్ సార్,సైదులు సార్,మరియు విద్యార్థులు,షేక్ ఫాతిమా,మంగమ్మ,భార్గవి,మాధవి,రాధిక,సంధ్య, రామ్ బ్రహ్మం,సుభాని,మహేష్,పృధ్వీరాజ్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు

## రేషన్ దుకాణాలలో మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు,టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి రేషన్ దుకాణాలలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనాపూర్ లో రేషన్ దుకాణాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమం కొరకై బియ్యం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే అంటూ రేషన్ లబ్ధిదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి,రేషన్ కార్డ్ లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలి... డా. అన్నా ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



వర్ష కాలములో వచ్చే వ్యాధులు – తీసుకోవాలిసిన జాగ్రత్తలు వర్షాకాలం ప్రారంభమగుతున్నందున ఈ కాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్గి ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా వైద్య – ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి డా. అన్నా ప్రసన్న కుమారి అన్నారు.వర్ష కాలములో వచ్చే వ్యాధులు, జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు (ఉదా: ఇన్ఫ్లుఎంజా ) టైఫాయిడ్ వాంతులు మరియు విరేచనాలు,దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు – డెంగ్యూ–మలేరియా.పిల్లలు, వృద్దులు రోగనిరోధక శక్తి తక్కువ వున్నవారు, పొలం పనులలో, ఆరు బయట పని చేసే వారికి ఈ వ్యాధులు ఎక్కువగా సోకే అవకాశం కలదు. వర్ష కాలంలో తీసుకోవాలిసిన జాగ్రత్తలు : వర్షంలో తడిసినప్పుడు శరీరం చల్లబడి, రక్త నాళాలు కుచించుకోవడం వల్ల ఇమ్యూనిటి (రోగ నిరోధక శక్తి) తగ్గుతుంది. కావున తలను, శరీరాన్ని తుడుచుకోవాలి. వెచ్చని ప్రదేశములోకి వెళ్ళాలి. శరీరాన్ని వెచ్చదనము చేసుకోవడమే గాకుండా, వెచ్చ దనాన్ని కల్గించే ద్రవాలు తీసుకోవాలి. టీ, కాఫీలు ఎక్కువగా త్రాగకూడదు, వీటి బదులు మిరియాలు, అల్లం, ధనియాలు, బెల్లం వేసి మరిగించి, గోరు వెచ్చగా చేసుకొన్న నీటిని త్రాగాలి.శీతల పానీయాలైన కూల్ డ్రింక్స్ లాంటివి త్రాగ కూడదు. చల్లదనాన్ని కల్గించే కూరగాయలు, సొరకాయ, దోసకాయ, బీరకాయ లాంటివి తినడం తగ్గించాలి. ఈ కాలంలో చికెన్ సూప్, బోక్కల చారు, టమోట రసం లాంటివి తీసుకోవాలి, ఎక్కువగా మసాల దినుసులు వేసిన ఆహారాలు, ద్రవాలు తీసుకోవద్దు, అల్సర్లు వచ్చే అవకాశం ఉండును.ఈ కాలంలో ఆకుకూరలు ఎక్కువగా దొరుకుతాయి. వీటి ఆకులకు భూమి నుండి క్రిములు సోకె అవకాశము వున్నందున ఉప్పు వేసిన నీటి లో శుభ్రముగా కడుగాలి మరియు మూత పెట్టి బాగా ఉడికించాలి. మూత పెట్టక పోయినచో పోషకాలు కోల్పోతాయి మరియు ప్రోటీన్లు ఎక్కువగా వుండే ఆహారం తీసుకోవాలి.వర్షం పడుతుంటే వెంటనే తడవని ప్రాంతానికి వెళ్ళాలి. బయటకు వెళ్ళినపుడు గొడుగు లేదా రెయిన్ కోటు లాంటివి ముందు జాగ్రత్తగా తీసుకెళ్ళాలి. కాచి చల్లార్చిన నీటిని, మిషన్ భగీరథ నీటిని లేదా భూగర్భం నుండి నీరు లభించు బోరు నీటిని త్రాగాలి. బయట తినుబండారాలు తినరాదు. ఈగలు వాలిన ఆహారం భుజించరాదు. తాజా ఆహారం ను మాత్రమే భుజించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ముఖ్యంగా తినే ముందు మరియు మల విసర్జన తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలి. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి రక్షణ కొరకు దోమ తెరలను వాడాలి. కిటికీలకు దర్వాజలకు మెష్ తలుపులు పెట్టించుకోవాలి. కూలర్ల యందలి నీటిని తొలగించాలి. వాడని రోళ్లను ఇసుక రాళ్లతో నింపాలి. జ్వరం వచ్చిన యెడల దగ్గర లోని ఆరోగ్య కేంద్రం లో సంప్రదించి, తగిన నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, చికిత్స తీసుకోవాలి.ఆయుర్వేద నిపుణుల సూచనలు..వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి ఆయుర్వేదం అందించే జీవనశైలి మార్గదర్శకాలు. ఈ సమయంలో వాత దోషం పెరిగే అవకాశం ఉంది కాబట్టి, వెచ్చని, తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, శారీరక శ్రమను తగ్గించడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చు.వాత దోషంపై నియంత్రణ: వర్షాకాలంలో వాత దోషం పెరగవచ్చు, ఇది కీళ్ల నొప్పులు, ఉబ్బరం, జీర్ణ రుగ్మతలు మరియు ఆందోళన వంటి సమస్యలకు దారితీస్తుందిశరీరానికి రక్షణ, వర్షాకాలంలో శరీరానికి చలి, నీరు, తేమ నుండి రక్షణ అవసరం.జీర్ణశక్తిని మెరుగుపరచడం: ఈ కాలంలో జీర్ణశక్తి బలహీనంగా ఉండవచ్చు, కాబట్టి తేలికైన ఆహారం తీసుకోవడం ముఖ్యము. పులుపు, ఉప్పు, మరియు వేడి రుచులు కలిగిన ఆహారం తీసుకోవాలి. గొంగుర, పప్పు, కాయగూరలు మరియు ఇతర రకాల ఆహారం తీసుకోవడం మంచిది. నూనె, మసాలా, మసాలా దినుసులు మరియు ఇతర రకాల ఆహారం తక్కువగా తీసుకోవాలి గోరువెచ్చని నీరు త్రాగాలి. ఈ సీజన్లో సిద్ధ జలము తాగడం మంచిది. పాత ధాన్యాలతో చేసిన వెచ్చని సూపులను త్రాగండి. పాత ధాన్యాలతో తయారు చేసిన తేలికపాటి తాజా ఆహారాన్ని తీసుకోండి.ఆహారంలో బియ్యం, జొన్నలు, గోధుమలు, రాగి, పెసలు, అల్లం, వెల్లుల్లి మరియు ఆవు నెయ్యిని చేర్చండి. భోజనానికి ముందు చిన్న అల్లం మరియు రాక్సాల్ట్ ముక్కలు తీసుకోండి. వెచ్చని ఆహారం తీసుకోండి మరియు పచ్చి ఆహారం, తాజా పండ్లు మరియు సలాడ్లను నివారించండి. అదనపు నీరు మరియు ఇతర పానీయాలు తాగకుండా ఉండండి. ఆకు కూరల వాడకాన్ని తగ్గించండి. మొత్తం మటన్ మరియు చికెన్ కు బదులుగా, సూపులను ఇష్టపడండి.వర్ష కాలంలో జీవనశైలి,, వర్షంలో తడవకుండా ఉండండి. పగటిపూట నిద్రపోవడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది కాబట్టి దానిని నివారించండి.బట్టలు మరియు పరిసరాలను పొడిగా మరియు శుభ్రంగా ఉంచండి. శరీరాన్ని కూడా పొడిగా ఉంచండి. తడి ప్రాంతాలపై ఫంగల్ ఇన్ఫెక్షన్లు దాడి చేస్తాయి. ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు వైరల్ ఇన్ఫెక్షన్ కూడా దాడి చేస్తుంది. తేలికపాటి నుండి మితమైన వ్యాయామం చేయడం మంచిది. వర్ష కాలం లో తిన కూడనివి: ఐస్ క్రీమ్, లస్సీ, పెరుగు, డిసెర్ట్, ఫ్రైడ్ ఐటమ్స్ జంక్ ఫుడ్స్,పగటి నిద్ర చేయడం మంచిది కాదని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025



# ఘనంగా స్నేహితురాలి పుట్టిన రోజు వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:09

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా వాస్తవ్యులు నల్లగొండ జిల్లా బ్యూరో షేక్ షాకీర్ యొక్క సతీమణి ఫాతిమా యొక్క స్నేహితురాలు దాసారం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి భార్గవి పుట్టిన రోజు వేడుక ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ,షేక్ ఫాతిమా,మంగమ్మ,భార్గవి,మాధవి,రాధిక,సంధ్య, రామ్ బ్రహ్మం,సుభాని,మహేష్,పృధ్వీరాజ్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు

# నేడు వలిగొండలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్న,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ జూన్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలకేంద్రంలో మంగళవారం ఉదయం 11:30 గంటలకు దేవిశ్రీ గార్డెన్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపడతారని వలిగొండ ఎంపీడీవో జితేందర్ రెడ్డి విలేకరులకు తెలిపారు లబ్ధిదారులు రాజకీయ నాయకులు అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో జితేందర్ రెడ్డి.తెలిపారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక మెదక్ జిల్లా



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1988-89 వ సంవత్సరం పదవ తరగతి “పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం” ఆదివారం ఏడుపాయల అంకుశం గెస్ట్ హౌస్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.దాదాపు 36 సంవత్సరాల అనంతరం స్నేహితులందరు ఒకచోట ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడంతో విద్యార్థులందరూ ఎనలేని సంతోషాన్ని వ్యక్తంచేశారు. అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ ఒకరినొకరు శాలువాలతో సత్కరించి తీపిజ్ఞాపకంగా మెమొంటోలు, పెన్నులు బహుకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... అలనాటి అల్లరి చేష్టలు,ఆడిన ఆటలు, పాడిన పాటలు,చిలిపిచేష్టలు, స్నేహబందాలు,ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు.జీవితంలో ఎంతమందితో స్నేహం చేసినా పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థిదశలోని స్నేహం ఎన్నటికీ మరువలేని స్వచ్ఛమైన స్నేహమని కొనియాడారు. నాటినుండి నేటివరకు వారి జీవిత ప్రస్తానాన్ని వివరిస్తూ భావొద్వేగానికి లోనయ్యారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భీమాచెక్కును అందజేసిన ...ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్యకు చెందిన మేకలు, గొర్రెలు ఈమధ్య కాలంలో విద్యుత్ ఘాతానికి గురై మరణించడంతో తెలంగాణ విద్యుత్ శాఖ ద్వారా ప్రభుత్వం నుండి ?1,75,000/- రూపాయల విలువ గల ప్రమాద భీమా చెక్కును విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నష్టపోయిన రాజ కొమురయ్య కి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





# మహేశ్వరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన శ్రీరాములు యాదవ్

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీరాములు పౌర సమస్యలపై ఆందోళన ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ వినతిలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని,అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న మదర్సాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తుండటం,నిబంధనలు లేకుండా నోట్ బుక్స్ మరియు యూనిఫామ్‌లను తల్లిదండ్రులకు అమ్మడం వంటి వ్యవహారాలపై కూడా కలెక్టర్ స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి,జక్కడి మధుసూదన్ రెడ్డి,ఎల్చల భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,సురేందర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలలు రేషన్ బియ్యం పంపిణీ చేయడం మోడీ ప్రభుత్వం తోనే సాధ్యం.

గద్వాల పట్టణంలోని రాజవీధిలోషాప్ నెంబర్ 2603032 రేషన్ దుకాణాన్ని సందర్శించిన, ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించిన బిజెపి జిల్లాఅధ్యక్షుడటి.రామాంజనేయులు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 ( ప్రజా గొంతుక):

రేషన్ కార్డుల దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.పేదల సంక్షేమానికి నరేంద్ర మోడి గారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా, వర్షాకాలం విపత్తల నేపథ్యంలో కేంద్ర ప్రభు త్వం, ప్రధానిమంత్రి నరేంద్ర మోడి దూర దృష్టితో పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలు రేషన్ కోసం పరేషాన్ కావద్దని పంపిణీ చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు..

# రేషన్ డీలర్ల సమస్యలు తీరుతాయి కేఎల్ఆర్

3నెలల రేషన్ కు 3సార్లు ఫింగర్ ప్రింట్ తో సాంకేతిక సమస్యలు.
రేషన్ డీలర్ల సమస్యలపై స్పందన ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి,రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియజేశారు.ప్రస్తుతం మూడు నెలల రేషన్ అందజేయాలంటే మూడు సార్లు ఫింగర్ ప్రింట్ ఇవ్వాల్సి వస్తోందని,తూకం మిషన్ మరియు ఫింగర్ ప్రింట్ యంత్రాల మధ్య బ్లూటూత్ కనెక్షన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల సన్నబియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ,సాంకేతిక లోపాలను తొలగించి బ్లూటూత్ కనెక్షన్ వేగాన్ని మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేషన్ డీలర్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డికి డీలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ జూన్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తొర్రూర్ టు వలిగొండ రోడ్డు మీద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని వెంటనే హైదరాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు సోలిపురం నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగంధర్ గౌడ్ విలేకరులకు తెలిపారు

# బీజేపీ కార్యదర్శిగా కడ్తల బాలస్వామి ఎన్నిక

ప్రజా గొంతుక జూన్ 9 డివిజన్ ప్రతినిధి సిదం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేవరకొండ మండల కార్యదర్శిగా కడ్తల బాలస్వామి ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని బీజేపీ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. పార్టీ బలోపేతానికి బాలస్వామి సేవలు ఎంతో ఉపకరిస్తాయని ఈ సందర్భంగా రాము నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.తన ఎన్నిక అనంతరం కడ్తల బాలస్వామి మాట్లాడుతూ, దేవరకొండ మండల బీజేపీ శాఖకు తన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ ఆదేశాల మేరకు దేవరకొండ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేస్తానని బాలస్వామి పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలతో కలిసి దేవరకొండ మండలంలో పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.ఈ ఎన్నిక సందర్భంగా దేవరకొండ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు కడ్తల బాలస్వామికి అభినందనలు తెలిపారు.

# దళితులకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఎస్సీ సెల్ నాయకులు మోతుర్కురు శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో దళిత సామాజిక వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులకు చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, దళితులకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ దుమ్ముగూడెం మండలం ఎస్సీ సెల్ నాయకులు మోతుర్కురి శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ విస్తరణ చేపట్టి, ఇద్దరు దళిత ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పించడంతో మొత్తం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో నలుగురు దళితులు మంత్రులుగా ఉన్నారని తెలిపారు. అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క దళిత ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు నాలుగు మంత్రి పదవులు కేటాయించడంతో దళితులకు అన్ని విధాల కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తరఫున ఆ పార్టీ నాయకులు మోతుకూరి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియజేశారు.

# కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ ఉపాధ్యా యినీ ,ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా నేడు పెద్దొడ్డి ,మల్దకల్ గ్రామాల యందు గల 6వ తరగతి విద్యార్థి ని,విద్యార్థుల ప్రవేశాల కొరకు వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, కమిటీ సభ్యులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభ, వరలక్ష్మి, రమణమ్మ, జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, ప్రదీప్,లోకేశ్వరి, మంజుల సాయి, మాధవీలత,అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భూభారతి చట్టంతో... రైతుల సమస్యలు తీరుతాయి డిప్యూటీ తాసిల్దార్ నవత

భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం %-% సుభాన్ పూర్‌లో రెవెన్యూ సదస్సు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సుభాన్ పూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ చట్టం 2025 పై అవగాహన కల్పించే రెవెన్యూ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ నవత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రైతుల భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో భూభారతి చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల్లోని తప్పులు,భూ విస్తీర్ణాల్లో అనుమతిలేని మార్పులు,ఇతర భూ సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయని పేర్కొన్నారు.కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,ఈ సదస్సులు ద్వారా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు.భూమి యజమానులు వీటిని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోచారం హనుమంతు రెడ్డి,ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచంపల్లి మల్లేష్,పోచారం తిరుపతిరెడ్డి, బూతు అధ్యక్షులు పరిగి రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వాటకారి సుజాత, కసబ్ రేణుక భాయ్, వాటకారి శివ తదితరులు పాల్గొన్నారు. అధికారులుగా ఆర్.ఐ స్వర్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# బండి పృథ్వీ రాజ్‌కేసులను ఎత్తేయాలి

బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు ఘనపురం కృష్ణ,పార్టీని బలోపేతం చేయాలి,
జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు,గద్వాల అసెంబ్లీ అధ్యక్షులుగా బండారి ఎస్.రాజు నియామకం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ సభ్యులు గణపురం కృష్ణ హాజరైయారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతంను ప్రజలకు చేరువైయ్యేల కృషి చేయాలన్నారు. ప్రజలకు ఓటు హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బహుజన రాజధికారమే అంతిమ లక్ష్యంగా పని చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులను బానయిస్తుందాన్నారు.రాష్ట్ర ఈసీ సభ్యులు బండి పృథ్వీ రాజ్ పై ఇటీవల నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని అన్నారు. కక్షపూరితంగా పార్టీ నాయకులపై కేసులు పెడుతుం దన్నారు.ప్రభుత్వంను ప్రశ్నించే నాయకుల గొంతును ప్రభుత్వం నొక్కేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పక్కదారి పట్టించడానికి బిఎస్పీ నాయకులపై కేసులను మోపుతుందన్నారు.స్థానిక ఎన్నికలకు సిద్ధంగా బీఎస్పీ నాయకులు ఉండాలని జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు.అనంతరం గద్వాల నియోజకవర్గ అధ్యక్షులుగా బండారి ఎస్. రాజు నియమించారు. ఈ సందర్భంగా బండారి ఎస్ రాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మహనీయుల సిద్ధాంతాలు, ఆశయాల బాటలోప్రయాణించడంజరుగుతుందన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంజీ కృష్ణ, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజ్, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, ధర్మవరం రాముడు, రవి కుమార్, దేవేందర్, శివ, శివ శంకర్ యాదవ్, ఉదయ్, లక్ష్మన్న, భాస్కర్, ఆకేపోగు వెంకట్, మధు, సురేష్, తీమోతి ఇతర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను పరామర్శించ డానికివెళుతున్న సిపిఎం రాష్ట్రకార్యదర్శి అక్రమ అరెస్టు...

-ఇథనాల్ పరిశ్రమ కు వ్యతిరేకంగా పోరాడిన రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని
-వారి కుటుంబాలను పరామర్శించడానికి వెళుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారిని
-గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ):




ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ రైతుల అభిప్రా యా లకు విరుద్ధంగా బలవంతంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పూనుకుం టున్న యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడిందని గుర్తు చేశారు అదే కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి రైతులపై దాడులు చేయించి అక్రమ కేసులు బనాయించి వాళ్ళని జైలపాలు చేశారని విమర్శించారు.మంచి పంటలు పండే వ్యవసాయ అనుకూలమైన భూములను అక్రమంగా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికే ఈ ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు.పరిశ్రమ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యాల పాలవు తారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజోలి మండలంలో ఇండ్లు కోల్పోయిన ప్రజలకు నేను చేయాలని డిమాండ్ చేశారు.

# సోలీపూర్ ప్రభుత్వ, గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించండి

ఎన్ని సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి..?ప్రజావాణి పరిష్కార వేదికేనా..? లేక టైంపాస్ కార్యక్రమమా..?
ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి: గ్రామస్థుల డిమాండ్



ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం సోలిపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు) శివారులోని ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వారు మరోసారి అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో మార్చి 3వ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అదే కారణంగా ఈ రోజు మళ్లీ ప్రజావాణిలో అధికారులను కలిసామని పేర్కొన్నారు.సర్వే నంబర్లు 01, 102లో గల ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములను కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్లు, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, అలాగే సర్వే నంబర్లు 98, 99, 100, 100/ఆ, 101లో కొత్తగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ వెంచర్ నిర్వాహకులు గ్రామంలోని కొన్ని రాజకీయ ఆశ్రయం కలిగిన భూఅక్రమదారులతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.గత ఏడాది జూలై 4న ఫరూక్‌నగర్ తహసిల్దార్, సర్వేయర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. డిసెంబరులో సర్వేయర్ గ్రామానికి వచ్చి కొన్ని చోట్ల మాత్రమే హద్దురాళ్లు పాతినట్టు, పూర్తి నివేదిక ఇప్పటికీ అందలేదని అన్నారు. సర్వే నంబర్ 102లోని మాదిగోని కుంట భూమిని హద్దులు ఉన్నా కూడా అక్రమంగా ఆక్రమించారని పేర్కొన్నారు.పలువురు రాజకీయ నాయకులు, పాత సర్పంచ్‌లు, రెవెన్యూలో ఉద్యోగి సహా కీలకులే ఈ అక్రమాలకు మూల కారణమని, వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం దారుణమని మండిపడ్డారు.మీ భూములు పట్టా భూములైతే%ా% సర్వేయర్‌పై ఫిర్యాదు చేయడం ఎందుకు? అంటే మీ ఆక్రమణే నిజమని అర్థమవుతోంది" అని జంగయ్య, శ్రీశైలం అన్నారు. ప్రజావాణిలో స్పందన లేకపోతే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు

# మహేశ్వరం మండల కేంద్రంలో.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పర్యటన

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి మరియు రామచంద్రగూడ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి మరియు స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో- కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరిన రోజు.

ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదోడి ప్రభుత్వం అని.






ప్రతి పేదవాడి సొంత ఇంటి కలనీ నిజం చేస్తుంది ఇందిరమ్మ ప్రభుత్వమని పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ.అన్నారు.తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామంలో. అర్హులైన.10 కుటుంబాలకు సోమవారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ. చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదకు లబ్ధి చేకూరుస్తుందని. తెలిపారు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలని వారు కృషి చేస్తున్నారని ఇప్పటికే మండలాల్లో ఉన్న ప్రతి ఒక్క గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ గొల్ల లింగయ్య ము నాగేశ్వరరావు రంగా సిరిగద్దె ఉపేందర్ పూర్ణచంద్రరావు విన్నం సుధాకర్ రెడ్డి మిర్యాల విక్రం రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ గోగులోతు గణేష్ యువజన నాయకులు సురేష్ జడల రమేష్ సోమనబోయిన మహేష్ తిమ్మిడి వెంకట్ జాల కిరణ్ లంజపల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి

రంగారెడ్డి కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే నేతల వినతిపత్రం ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా:





జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిగి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) మాట్లాడుతూ "ప్రజాసేవలో నిరంతరం ముందుండే జర్నలిస్టుల పిల్లలకు మంచి విద్య అందించడంలో ప్రభుత్వం ముందుకొచ్చి, గతంలో విధించినట్లు ప్రైవేట్ స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ మేరకు విద్యాశాఖ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసింది. త్వరలోనే విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్క్యులర్ విడుదల చేయాలి" అని వారు పేర్కొన్నారు.అదే విధంగా, జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి. శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025

# పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**



నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ %ు% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %ు% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు,మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ,100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ ఉన్న 4 వేల జతల కుట్టు పనులు రేపటి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు బేస్మెంట్ స్థాయికి చేరుకున్నాయని, నవంబర్ 19 నాటికి వీటిని పూర్తి చేస్తామని అన్నారు. పెద్దపల్లి టౌన్ మధ్యలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు భూమి గుర్తించామని, హెచ్.పి.సి.ఎల్ ఫిజిబుల్ రిపోర్ట్ రాగానే ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరిన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పాఠశాలలకు చేరిన పాఠ్యపుస్తకాలు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో చదివే మొత్తం 8500 మంది విద్యార్థులకు గాను 43,800 పాఠ్యపుస్తకాలు ఎమ్మార్సీ కేంద్రానికి చేరగా ఇక్కడి నుండి అన్ని పాఠశాలలకు ఎమ్మార్సీ సిబ్బంది పంపిణీ చేయడం జరిగింది జూన్ 12 పాఠశాల తెరిచిన రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు మరియు కథల పుస్తకాలు కూడా అందజేయాలని మండలవిద్యాధికారిప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చారు.

## జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు..అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి...

జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జూలై 31 లోపు ఎస్సీ న్యాయవాద పట్ట భద్రులు ప్రభుత్వ న్యాయవాది వద్ద శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ న్యాయవాద పట్టభద్రులు 2025-26 సంవత్సరానికి గాను జిల్లా ప్రభుత్వ న్యాయవాది వద్ద న్యాయవాద వృత్తిలో శిక్షణ పొందుటకు కొత్తగా న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల మించి ఉండకూడదని, ఇట్టి శిక్షణ పొందేందుకు జూన్ 11 నుండి జూలై 31 లోపు %ష్ట్రఃశ్రీశ్రీబవశ్రీబఖ్యవఱ్ఞుతి.ఎన్ష్ణ.ప్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు ఎస్సీ న్యాయవాద అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మునుగోడు మీద ఎందుకింత చిన్నచూపు

మునుగోడు ప్రజలుప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




మంత్రి పదవిలో మునుగోడుకు మళ్ళీ మొండిచెయ్యి చూపిన పాలకులు.తరతరాలుగా ఇదే తంతు మునుగోడు మీద ఎందుకు ఇంత వివక్షత,కోపం,మునుగోడు ప్రజల మీద ఎందుకింత అక్కసు,ఎదారిగా తయారైనా మునుగోడు ప్రాంతం ఎడారిగానే మిగిలిపోవాలా,తెలంగాణ లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటుంటే, మునుగోడు ఎందుకు వెనకబడిపోతుంది పాలకులు ఒక్కసారి ఆలోచన చేయండి.తరతరాలుగా మునుగోడు నియోజకవర్గానికి మంత్రిపదవి ఇవ్వటంలో ఎప్పుడూ మోసమే,కనీసం ఒక మంత్రి పదవి ఇస్తేనన్న మునుగోడు అభివృద్ధి చెందుతుందని మునుగోడు నియోజకవర్గ ప్రాంత ప్రజల ఆశ. ఎడారిగా మారిన మునుగోడు ప్రాంతం సాగునీటి తో పాడి పంటలతో పచ్చని పైరులతో బీడు భూములు పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలం కావాలని కలలు కంటున్న మునుగోడు నియోజకవర్గం ప్రజలు. కాని పాలకులకు సిత్తశుద్ధి లేదు,ప్రజల స్థితి గతులమీద అవగాహన లేదు,చివరకు మునుగోడు అంటేనే అంటరానిదిగా అయిపోయింది.మునుగోడు నియోజకవర్గం ఏర్పడ్డ కాడి నుండి ఇప్పటి వరకు మునుగోడు నియోజకవర్గానికి మంత్రిపదవి దక్కలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి,పాలకులు మారుతున్నారు.కాని మునుగోడు నియోజకవర్గానికి మంత్రి పదవి మాత్రం దక్కడం లేదు.ఎప్పటి వరకు ఈ వివక్షత,ఎందుకింత వెలివేతల ఎవరిమీద కోపం,మునుగోడు ప్రజలు ఏం పాపం చేశారు. మునుగోడు ఎడారిగా మిగిలిపోవలసిందేనా అని పాలకులను ప్రశ్నిస్తున్న మునుగోడు రైతులు,కార్మికులు,కర్షకులు,సబ్బండ,వర్గాల ప్రజలు.ఇప్పుడన్న మునుగోడుకు మంత్రిపదవి వస్తే జరిగన్న బాగుపడుతామని ఆశతో ఎదురుచూసిన జనం ఆశలు, అడిఆశలుగానే మిగిలిపోతున్నాయని నిరుత్సాహం వ్యక్తం చేసిన మునుగోడు నియోజకవర్గం ప్రజలు.

## ఎస్బిఐ బ్యాంక్ , ఏటీఎం ఏర్పాటుకు సందర్శించిన మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ , ఏటీఎం ఏర్పాటు దిశగా ఓదెలను సందర్శించిన గోదావరిఖని రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్ బృందం ఓదెల, లో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానమును సోమవారం పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ఎస్బిఐ బ్యాంక్ ఏటిఎం ఏర్పాటు కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అధికారులు మరియు, తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణమాచారి తాటికొండ రమేష్ లక్ష్మణ్ ముంజాల మధు ఈ పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

ప్రజావాణి లో 52 దరఖాస్తుల స్వీకరణ,-జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కుమార్, ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 52 దరఖాస్తులు అందాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారంవేతనాలు ఇవ్వాలి

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ,ఐ ఎఫ్ టు యు, (అనుబంధం ) ఆధ్వర్యంలో డిపిఓ నాగేంద్ర కి వినతిపత్రం అందజేసిన,ఐఎఫ్టియు, జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక):




ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ గద్వాల జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5 నుండి 6 నెలల వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాలు రావడం లేదు అని అన్నారు.గ్రామాభివృద్ధిని కోరుకునే కార్మికులకు నెలనెలా వేతనాలు రాకపోవడం సిగ్గుచేటు అనిఅన్నారు. అంతేగాక ఎస్ టి ఓ లు పంపిణీ చేసిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు అని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న లిస్టులో పేరు లేనందుకు జీతాలు ఇవ్వం అని సెక్రెటరీ చెప్తున్నారు .జిల్లా పంచాయతీ శాఖ అధికారి గ్రామపంచాయతీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో. పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, కార్యదర్శి హరీష్ , గంజిపేట కోళ్ల అంజి , మద్దిలేటి, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్9)




నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు,సోమవారం, జిల్లాలోని మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు.ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 18 లోపు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారాదరఖాస్తులుసమర్పించాలి.

జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జూన్ 18 లోపు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు %ష్ట్రజూం:ff//ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ%// అనుమ వెబ్ సైట్ నందు జూన్ 18 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మొగరాలగుప్పపాఠశాలలోబడిబాట

ప్రజా గొంతుక జూన్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలం లో మొగరాల గుప్ప గ్రామంలో బడిబాట కార్యక్రమం సోమవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె స్వరూప భవాని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివితే వచ్చే లాభాల గురించి ప్రధానోపాధ్యాయురాలు కే స్వరూప భవాని గ్రామస్తులకు వివరించడంజరిగింది.ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు సంవత్సరానికి ఏకరూప రెండు జతల దుస్తులు,మధ్యాహ్నం పౌష్టికాహారం,వారానికి మూడు రోజులు కోడిగుడ్లు రాగి జావా,ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ బుక్సులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి కుంజ ఆదిలక్ష్మి గ్రామస్తులు కీసరి రామరాజు,రాంబాబు,దేవి,జయలక్ష్మి మరియు సుజాత పాల్గొన్నారు.

# బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జూన్ 9,





పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధి, గుమ్మడిదల మండల పరిధిలో 12 కోట్ల 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . అనంతరం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు 42 లక్షల 50 వేల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటికలధారవాస్వామినాయక్

ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్%డ% కోఆర్డినేటర్ ధారవ స్వామి నాయక్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణం కి ఐదు లక్షల రుణం ఆర్థిక సహాయాన్ని చేపట్టిన పథకాన్ని అమలు చేస్తూ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ మరియు ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్ %డ% కోఆర్డినేటర్ ధరావస్వామి నాయక్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నక్కల మమత బాలకృష్ణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర శ్రీ హర్షిత ఇంగ్లీష్ మీడియం నర్సరీ నుండి సెవెంత్ వరకు స్థాపన.. అలాగే మా స్కూల్లో ప్రతి సంవత్సరం వీటి జి సెట్ ప్రత్యేక తరగతులు మరియు విద్యార్థులు ఈ సంవత్సరం 2025 న గురుకుల ఫలితాలలో శ్రీ హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సాధించిన ఘనత మా పాఠశాలది అని ఆమె అన్నారు.ఈ ఫలితాలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకుని మీ పిల్లలను మా పాఠశాలల్లో చక్కటి బోధన,ప్రత్యేకతలు నాల్గవ తరగతి ఐదవ తరగతి విద్యార్థులకు గురుకుల నవోదయ ప్రత్యేక కోచింగ్,ఉత్తమమైన ఉపాధ్యాయుల చేత విద్య బోధన, ప్రతి వారం వీక్లీ టెస్టులు నిర్వహించబడును, విద్యార్థులకు సులభంగా ఇంగ్లీష్ మాట్లాడడానికి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్లు నిర్వహించబడును, ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని శ్రీ హర్షిత స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభమైనవి అడ్మిషన్ పొందవచ్చు అని ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ శ్వేతా డైరెక్టర్, రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎంపీ రవిచంద్ర ను సన్మానించిన ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం

ప్రజా గొంతుక/ ఇనుగుర్తి /జూన్/ 9



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఇనుగుర్తిలో ఈనెల 3వతేదీన రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే.విగ్రహావిష్కరణ,ఆ తర్వాత జరిగిన సభ విజయవంతమైన నేపథ్యంలో సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌరవాధ్యక్షులు గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి వెంకన్న,తమ్మడపల్లి యాదగిరి, కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# నడిగడ్డ హక్కుల పోరాట సమితి

## జిల్లా చైర్మన్ గొంగల రంజిత్ కుమార్...

జన్మదిన శుభాకాంక్షలు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 9 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొం గల రంజిత్ కుమార్ అన్నకు నేడు జన్మదిన వేడుకలు గ్రామల ప్రజలు పట్టణ ప్రజలు జిల్లా ప్రజలు రైతులు వివిధ సంఘాల నాయకుల తరపున ఇటువంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ప్రతివారు కోరుకుంటూ శు భాకాంక్షలు తెలియజేశారు.

# విచారణకుహాజరైన హరీష్ రావు

ప్రజా వంతుగా న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 9,





ఈరోజు కాలేశ్వరం ప్రాజెక్టు విచారణ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యాలయం నుండి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విచారణ వెళ్తున్న సందర్భంగా రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, కొమరవెల్లి మల్లన్న వద్ద ప్రత్యేక పూజలు చేసిన పసుపు బండారి ని హరీష్ రావు కి తిలకంగా దిద్దినారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వి ఆదర్శ రెడ్డి కార్పొరేటర్ పటాన్చెరు మెట్టు కుమార్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి,తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాదిరి పృథ్వీరాజ్, సంతోష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ప్రజలకు సమస్యలు భూభారతి చట్టంతో దూరం.

రైతుల నుంచి వచ్చిన భూ సమస్యల వినతి పత్రాలను స్వీకరించిన తహసిల్దార్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 09:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిజిలిపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో సోమవారం గ్రామ రెవిన్యూ సదస్సు నిర్వహించారు. గుండ్లపల్లిలో 67, బిజిలీపూర్ 35దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కమలాద్రి, ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్, ఆర్ఐ కిషన్ రైతుల నుంచి ఆర్జీలను స్వీకరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025

# దుకాణదారులంతా ఒకే ధరకు చికెన్ విక్రయించాలి

చికెన్ షాప్ అసోసియేషన్ ముకుమ్మడిగా తీర్మానం ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 9)సూర్యాపేట :



పట్టణంలో దుకాణదారులు విక్రయిస్తున్న చికెన్ ధరల్లో తేడాలు ఉండడంతో అందరం తీవ్రంగా నష్టపోతున్నామని దుకాణదారులంతా ఒకే ధరకు చికెన్ విక్రయించాలని సూర్యాపేట పట్టణ చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాబురావు అన్నారు. సోమవారం స్థానిక గాంధీపార్కులో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోడి మొత్తాను తాము కొనుగోలు చేస్తున్నామని వ్యర్థాలకు టెండర్ పాడిన పాటదారులు తమకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తీసుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోడి బూరు తీసుకెల్బాలంటే మున్సిపాల్టీ వారికి రూ.500ల వరకు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నుంచి సేకరించిన వ్యర్థాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న టెండర్దారులు కొందరు పెద్ద దుకాణాల వారికే డబ్బులు ఇస్తూ చిన్న దుకాణాలను విస్మరిస్తున్నారని వారికి కూడా డబ్బులు ఇచ్చి వ్యర్థాలు కొనుకెల్యాలని తెలిపారు. చికెన్ దుకాణదారులు ఆర్డర్లకు పత్రిక ధరలను అమలు చేయాలని, ప్రతి రోజు పేపర్లో వచ్చే ధరకు అదనంగా కిలోకు రూ 10 పెంచి విక్రయించాలని తీర్మాణించారు. చికెన్ దుకాణదారులకు కిరాయిలు వెళ్ళక ఇల్లు గడిచే పరిస్థితులు లేవని కాబట్టి పట్టణ ప్రజలు పెంచిన ధరకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ ధరలను ప్రతి దుకాణదారుడు అమలు చేయాలని ఏ ఒక్కరు కూడా తక్కువ ధరకు చికెన్ విక్రయించి నష్టపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుమల్రెడ్డి, ఉపాధ్యక్షులు ఇంతియాజ్, కోశాధికారి సైదులు, కార్యవర్గ సభ్యులు గొండ్ర నాగరాజు, ఖాన్, రాము, ఎం.డి.గాలీబ్, అశోక్, సత్యం, షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కంటే విలువైంది చదువు

గండీడ్, జూన్ 9 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం డబ్బు కంటే విలువైనది చదువు నువ్వు చదువుకుంటే నీ విద్యని దొంగలు ఎత్తుకు పోరు దొరలు దోచుకోరు ఆపద సమయంలో నీవు నేర్చిన చదువు నీకు తోడై నీడై ఉంటుంది, అందుకే అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని చిన్న వార్వాల్ హెచ్ ఎం అంగడి అరుణ, ఉపాధ్యాయుడు బోరు కృష్ణయ్య, అన్నారు, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండల పరిధిలోని చిన్నవార్వాల్ గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి తిరిగి మీ విద్యార్థులని బడికి పంపండని తల్లిదండ్రులను కోరారు,ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ఈ పోటీ ప్రపంచంలో ధనవంతులకైన పేదవారికైనా చదువు అవసరం, చదువుకోకుంటే అనేక విధాలుగా మోసపోతారు కనుక ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలి కనుక తల్లిదండ్రులు మీ విద్యార్థులని బడికి పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు, మీ పిల్లలు చదువుకుంటే భవిష్యత్తులో ఇంజనీర్స్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, లేదా గొప్ప రాజకీయ నాయకులు, అవుతారని అన్నారు,నేటి పోటీ ప్రపంచానికి దీటుగా ఈ గవర్నమెంట్ పాఠశాలలో ప్రైవేటు బడికి దీటుగా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఆట,పాట,లతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు, ఉచిత విద్యతోపాటు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, గుడ్డుతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తామని అన్నారు, ప్రైవేటు బడిలోనైనా గవర్నమెంట్ బడిలోనైనా అందరూ చెప్పేది చదువే, కానీ గవర్నమెంట్ బడిలో అన్ని సౌకర్యాలు ఫ్రీ" ప్రైవేటు బడిలో ప్రతిదానికి డబ్బు కావాలి, గవర్నమెంట్ బడిలో అన్ని ఉచితంగా ఇస్తున్నామని బడికి తమ పిల్లల్ని పంపించి చదివించాలని తల్లిదండ్రులను కోరారు, విద్యార్థి చదివే ప్రతి ఒక్క అక్షరం వారి జీవితాన్నే మార్చేలా వారికి శిక్షణ అందిస్తామని అన్నారు, తల్లిదండ్రులు విద్యార్థులను చదివించాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి మల్లేష్, కే వెంకటయ్య, కే సికిందర్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గౌడ సంఘం అధ్యక్షునిగా రడం శ్రీనివాస్ గౌడ్

ప్రజాగొంతుక /కేసముద్రం/ జూన్ /9



గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం విలేజి సర్వసభ్య సమావేశం శ్రీ వివేకవర్ధిని విద్యాలయం కేసముద్రం విలేజ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే మూడు సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అధ్యక్షులు,, రడం శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కదిర శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి పెదగాని సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ గాజగోని వీరన్న గౌడ్ కార్యదర్శులుచింతనూరి సతీష్ గౌడ్ ఊటుకూరి రవిశంకర్ గౌడ్ సహాయ కోశాధికారి మచ్చిక అశోక్ గౌడ్ ముఖ్య సలహాదారులు రడం పెద్ద వెంకన్న గౌడ్ రడం చిన్న వెంకన్న గౌడ్ చిర్ర యాకాంతం గౌడ్ ఊటుకూరి అశోక్ గౌడ్ కొత్త శ్రీనివాస్ గౌడ్లై కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు రడం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్స్ అందరూ ఐకమత్యంతో మెలగాలని జనాభా దామాషా ప్రకారం మన వాటాను మనం సాధించుకోవాలని, రాజ్యాధికారంలో వాటా సాధించాలని అందుకోసం గౌడ కులస్తులందరూ ఐకమత్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు

# కెజీబీవీ సుల్తానాబాద్‌లో వంటకాల శిక్షణా శిబిరం...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సుల్తానాబాద్ కెజీబీవీలో వంటకాలను రుచికరంగా, పరిశుభ్రంగా తయారు చేయడం కోసం ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జి సి డి వో, కవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలంటే శుభ్రతతో పాటు పోషకాహారాన్ని కూడా ప్రాముఖ్యతనివ్వాలి. అన్నారు. ఈ శిక్షణలో కొత్త మెనూ వివరంగా తెలియజేయబడింది. తగిన పరిమాణాలు, తయారీ పద్ధతులు ప్రాక్టికల్‌గా చూపించబడిన ఈ శిబిరంలో కుక్స్ స్వయంగా వండడం జరిగింది. ఈ సందర్భంగా గుడ్డు బజ్జి వడ, బొండా, పకోడీ వంటి స్నాకులు, అలాగే కందగడ్డ, చామగడ్డ కూరలు, గుడ్డు టమోటా వంటి కొత్త రుచుల ఉంటాయని అన్నారు,ఈ శిక్షణా శిబిరం ద్వారా కుక్స్ లో కొత్త ఉత్సాహం నెలకొంది. విద్యార్థులకు ఆరోగ్యకరమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ తేళ్ల హరికృష్ణకీ జన్మదినశుభాకాంక్షలు

మున్నూరు కాపు ముద్దుబిడ్డ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మున్నూరు కాపు ముద్దుబిడ్డ,రాష్ట్ర బీసీ నాయకులు మరియుకూకట్పల్లి అన్వేషణ పత్రిక రిపోర్టర్ తెల్ల హరికృష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మీ సేవా మార్గం నిత్యం ప్రజల అభిమానం పొందుతూ,మీరు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాను.పుట్టినరోజు సందర్భంగా జూన్ 10వ తారీకు మంగళవారం,ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకుభాగ్యనగర్ కాలనీలోని మా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం.ఈ పుణ్యకార్యక్రమంలో మీరందరూ పాల్గొని ఆశీర్వదించగలరని అభ్యర్థించుకుంటున్నాను.మీ శ్రేయోభిలాషి,రంగారెడ్డి జిల్లా అన్వేషణ పత్రిక విలేకరి మున్నూరు కాపు ఎల్కటి పద్మారావు మరియు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు




# బూత్ స్థాయి నుంచి బీజేపీబలోపేతంపై చర్చ

పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు ఆటిన బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్
కొత్తూరు, జూన్ 9 ( ప్రజా గొంతుక ప్రతినిధి):

బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, బూత్ కమిటీలు పార్టీ విజయానికి పునాది అని అన్నారు. ప్రతి కార్యకర్త నిష్ఠతో పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించగలదన్నారు.ప్రతి వార్డు, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. అనంతరం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత బాధ్యతే కాక సామూహిక కర్తవ్యమని వారు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కనీసం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చారీ, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి...

ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ విజయ్ మాదిగ.......
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం మదిర నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం మధిర మండల అధ్యక్షుడు మేకల రాజా మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించి అంగరంగ వైభవంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. మధిర పట్టణంలో జిలుగుమాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయ నూతన నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎం ఎస్ పినియోజవర్గం ఇంచార్జ్ కూరపాటి ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు రత్నాకర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శ్రీను కొండూరి రాజేష్ మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు మేసపోగు ఇర్మియ మాదిగ రాయబరపు దాస్ మాదిగ పార్శపు ఏనుక మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ తోటపల్లి రాజశేఖర్ మాదిగ తోటపల్లి ధర్మా మాదిగ లంజపల్లి భద్రం మాదిగ కనకపుడి పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భవిష్యత్ అంతా తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ దే..

తెలంగాణా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి....
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మధిర మండలంలోని గవర్నమెంట్ హైస్కూల్ సిరిపురం మధిర జూనియర్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురంలలో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించి ఈ మూడు విద్యాసంస్థలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా మండలానికి మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన మేరకు తెలంగాణ కమిషన్ చైర్మన్ ముందుగా గవర్నమెంట్ హైస్కూల్ సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురంలను సందర్శించి ఆ పాఠశాలలో ఆ గ్రామాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ పెద్దలను ఆ గ్రామంలోని రాజకీయ ప్రముఖులను కలసి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ యొక్క ఆవశ్యకతను పాఠశాల తల్లిదండ్రులతోనూ గ్రామ పెద్దలతోనూ సలహా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది తిరిగి ఈనెల 16, 17 తేదీలలో కార్యాచరణకు సంబంధించి తల్లిదండ్రులతో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించడం జరిగింది. ఇది సందర్భంగా మహాదేవపురం ఉన్నత పాఠశాలలో 506 మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి పై చదువులు చదువుకుండా ఇంటి వద్దనే ఉంటున్న చేజర్ల లక్ష్మి వివరాలు తెలుసుకొని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పాప తల్లిదండ్రులతో మాట్లాడి కచ్చితంగా ఇంటర్లో చేర్పించేలా ఒప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ , జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ జిల్లా ఇంజనీరింగ్ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ ఆయా పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్
ప్రజా గొంతుక న్యూస్, (జూన్9) సూర్యాపేట:



కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ల ఆదేశాలతో జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో సామాన్య కార్యకర్తలు, నాయకులకు కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతమైన పదవులను కట్టబెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని కులాలు, మతాల వారికి సమానమైన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ పాటించిన సామాజిక న్యాయం దేశ రాజకీయాలకు ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ పార్లమెంటరి నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చింతమళ్ళ రమేష్, లక్ష్మణ్ గౌడ్, కుంభం రాజేందర్, రుద్రంగి రవి, సిరివెళ్ల శభరి, ఆలేటి మాణిక్యం, డిఆర్, ఉపేందర్, దివ్య, కుందమళ్ళ శేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావ్యసుధీర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జవహార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, నూతనకల్ మండల అధ్యక్షులు అశోక్, నాగారం మండల అధ్యక్షులు వలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు చింత సుధీర్, రవి, లక్ష్మణ్, ఎస్ శివ పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా 4వ మహాసభలు విజయవంతం

డిసెంబర్ 26న సభకు 2లక్షల మంది జన సమీకరణ మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న నాయకులకు ధన్యవాదాలు :
బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 9)సూర్యాపేట ప్రతినిధి:




సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా మహాసభ విజయవంతమైందని ఈ మహాసభల్లో మూడోసారి తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి, నాయకులకు, కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానిక ధర్మభిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జాతీయ మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు 2లక్షల వరకు జన సమీకరణ చేస్తామన్నారు. ఈ మహాసభలకు జాతీయ, అంతర్జాతీయ వ్యాప్తంగా ప్రతినిధులు రానున్నారని తెలిపారు. సీపీఐ 4వ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని పలు అంశాలపై తీర్మానించడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని, మున్సిపల్ కార్పోరేట్ ప్రాంతాల్లో ఉపాధి హామీని కొనసాగించాలని, జాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200ల రోజులు పని కల్పించి రోజు కూలీ 700లు ఇవ్వాలన్నారు. కుల గణన చేపట్టి విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేసన్ కల్పించిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. తెలంగాణాలో ప్రసిద్ది చెందిన జాన్పడ్కు బస్సు సౌకర్యం కల్పించాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలని మహిళ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేసన్లు అమలు చేయాలని, పోడుభూముల రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎస్ఎస్పి కాలువల్లో పూడిక తొలగించాలని, హుజూర్నగర్ రామస్వామి గట్టుపై నిర్మించిన ఇండ్లను అర్హులకు ఇవ్వాలని, అన్ని నియోజకవర్గాల్లో 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని తీర్మాణించినట్లు తెలిపారు. అలాగే సీపీఐ సూర్యాపేట జిల్లా సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా గన్నా చంద్రశేఖర్, కార్యదర్శిగా బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయనాయుడు, మేకల శ్రీనివాస్, ఉసెల నారాయణరెడ్డి, యల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, బద్దం క్రిష్ణారెడ్డి, ఎస్.కె. లతీఫ్, దేవరం మల్లేశ్వరి, బత్తినేని హనుమంతరావు, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కార్యవర్గ ఆహ్వానితులుగా ఎస్.కె.సాయిబెల్లిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు, జిల్లా నిర్మాణ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు దేశగాని హేమలత , గురు స్వామి పాల్గొన్నారు.



# అమ్రాబాద్ మండలంలో బీజేపీ కొత్త కమిటీ ఏర్పాటయ్యింది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అమ్రాబాద్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో బీజేపీ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, రాష్ట్ర, జిల్లా నాయకుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.మండల ప్రధాన కార్యదర్శిగా గోలి శివ, కుందేల మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మాధగోని సతీష్ కుమార్ గౌడ్, కార్యదర్శులుగా జబ్బు కృష్ణ యాదవ్, రసముల సాయి, వాల్యాయి డీజే రాజులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ, “పార్టీని బలోపేతం చేయడానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ వ్యాప్తి చేయాలని” పిలుపునిచ్చారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతిక్షణం ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తామని తెలిపారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు వల్య నాయక్, ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి, జిల్లా నాయకులు చంద్రయ్య యాదవ్, నోముల పరమేష్ గౌడ్, నాగరాజు యాదవ్, గోలి అంజి, నోముల శంకర్ గౌడ్, క్రాంతి, నక్క మల్లేష్ యాదవ్, నోముల అక్షిత్ గౌడ్, మొగిలి గణేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

మేకల రమేష్....ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



నిన్న తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో దళితులకు మరియు బీసీలకు ఎస్టీలకు పెద్దపిట వేసిందని మేక ల,రమేష్ అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రివర్గంలో ఒకే దళిత మంత్రి ఉండేవారని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐదుగురు మంత్రులు ఉన్నారని ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్కకి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా బడి బాట ప్రోగ్రామ్

గండీడ్ జూన్ 9ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక నాణ్యమైన విద్య అందించబడుతుందని ఉచిత,కంప్యూటర్ ఆధారిత బోధన కూడా ఉంటుందని పుస్తకాలు నోట్ పుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ మధ్యాహ్న భోజనం ఉంటుంది అని చెప్పారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాద్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి.మల్లేష్, కె.వెంకటయ్య, కె. సికిందర్ పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన అధ్యక్షులు పన్నాల రాజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ గా పన్నాల రాజురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.రాజురెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృత్జతలు తెలిపారు.నా శక్తిమేరకు దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.తొందరలోనే పూర్తి కమిటీ వేసి అందరి సహకారంతో ముందుకు పోతానని అన్నారు.నూతన అధ్యక్షులు రాజురెడ్డి ని శాలువాతొ సత్కరంచిన ఆదిమహా విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్,దేవాలయ మాజీ ఛైర్మన్ లు దాచపల్లి మనోహర్,జక్క యాదిరెడ్డి దొనూరి జంగారెడ్డి,సిలివేరు రమేష్ ఈ కార్యక్రమంలో జక్క రంగారెడ్డి, బొమ్మ లింగస్వామి,డబ్బికార్ జ్ఞానేశ్వర్,పున్నయాదగిరి,కొయిగూర రాజేష్,లక్ష్మనాచారి, బిట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.లబ్ధిదారురాలు తోకల లావణ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించి నేడు భూమి పూజకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు రావడం చాలా సంతోషమని అన్నారు.. ఇచ్చిన మాట ప్రకారం తమకు ఇల్లు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు లకు కృతజ్ఞత తెలిపారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల కలల్ని సాకారం చేసే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైదు గంగాధర్,పోతవేని లక్ష్మీ, దులూరి గంగరాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరీరంలో ముఖ్యమైన లివర్ ను జాగ్రత్తగా కాపాడుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 9)సూర్యాపేట:శరీరంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి లివర్ అని మనం తీసుకునే ప్రతి ఆహార పదార్థాన్ని లివర్ పరిశుభ్రం చేస్తుందని దాన్ని జాగ్రత్తగా




కాపాడుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు, డాక్టర్ మట్టా రాకేష్ లు అన్నారు. ఈ నెల 12న గ్లోబల్ ఫ్యాటీ లివర్ డేను పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎస్వీఆర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. జంక్ ఫుడ్, మద్యపానం, షుగర్, అతి బరువు కారణంగా లివర్ ఫ్యాట్ కు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇది మనం వెంటనే గుర్తించలేమని గుర్తించే సమయానికి పరిస్థితి చేయి దాటి పోతుందన్నారు. ఫైబ్రోస్కాన్ పరీక్ష ద్వారా లివర్ ఫ్యాటీ నీ గుర్తించవచ్చని ముందే చికిత్స తీసుకుంటే రాకుండా నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 26న ఎస్వీఆర్ ఆసుపత్రిలో ఈ ఫైబ్రోస్కాన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా లివర్ ఫాట్ రాకుండా ఉండాలంటే షుగర్ కంట్రోల్ చేసుకోవాలని, ప్రతి రోజు వ్యాయామం చేయాలని, మద్యపానం బంద్ పెట్టాలని అప్పుడే దీన్ని రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాబాయి, జైడస్ థెరపీ మేనేజర్ లక్ష్మీనారాయణ, రోగులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలపై మేయర్ కు వినతి పత్రం అందజేసిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 09 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు తమ వద్దకు తీసుకువచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం, ప్రజల కోసం పనిచేస్తాం, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటాంమని జగదీశ్వర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి జిహెచ్ఎంసీ అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. సోమవారం నగర మేయర్ గద్వాల్ వినాయలక్ష్మి రిని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మాదాపూర్/హాఫీజ్ పెట్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు, మంజీర పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి, నాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్. గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ, హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 09 (ప్రజాగొంతుక) :



ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదోర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్ గారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి,నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని,అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన రాచర్ల పోచమ్మ

– సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 210 వ నేత్రదానం
ప్రజా గొంతుకు ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల కేంద్రానికి చెందిన రాచర్ల పోచమ్మ మరణించగా సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షుడు డాక్టర్ కోంండ్ర వేణు జాతీయ కార్యదర్శి మెరుగు. భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా, వారు ఒప్పుకోవడంతో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు కోడండ్లు రాచర్ల శంకర్, కమల..రాజేశం, లక్ష్మి..రాజయ్య,శ్యామల.. శ్రీనివాస్,లావణ్య ,కూతుర్లు అల్లుండ్లు గసిగంటి మల్లమ్మ,పోచమల్లు,ప్రమీల, మల్లేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, మీ ముఖ్య సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు,డాక్టర్ వేణు ,క్యాతం మల్లేశం ,మేరుగు సారంగం వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.




## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలి : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 09 (ప్రజాగొంతుక) :

సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా ప్రజావాణి కార్యక్రమం సాగుతుందని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా వచ్చే వర్షాకాలంలో డ్రైనేజీ,రోడ్లు, సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు, అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్,

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:09



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం బాలాజీ ఫంక్షన్ హాల్ నిడమనూరు నందు..అనుముల మండలం, పేరూరు గ్రామ వాస్తవ్యులు.శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రాయనబోయిన కొండల్ యాదవ్ అశ్విని యొక్క చిన్నారులు చి"దివ్య, వివేక్ యాదవ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన.ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితోపాటు యువ నాయకులు పడాల శ్రీను యాదవ్, కృష్ణ నాయక్,బండారు కోటేష్ యాదవ్, బండారు అంజనేయులు, రావుల రామాచంద్రం యాదవ్, జానపాటి కోటి,రామలింగయ్య యాదవ్,మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్, నరేష్ గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాగొంతుక/మల్యాల, కొడిమ్యాల జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పూడూర్ పాఠశాల 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానికంగా ఎంతో ఆహ్లాదంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను పునస్మరించుకున్నారు.



పాఠశాలలో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ ముచ్చట్లాడారు.ప్రత్యేక ఆకర్షణగా అప్పటి గురువులు కాంతయ్య, అశోక్ రావు, బ్రహ్మానందం, ఐలయ్య ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని శాలువాలతో సత్కరించి, జీవితంలో వారు చూపిన మార్గదర్శకతను అభినందించారు.అంతేకాక, సమ్మేళన సమయంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు పరస్పరంగా పరిచయాలు పునరుద్ధరించుకొని, భవిష్యత్తులో సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని సంకల్పించారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


# ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి




శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 09 (ప్రజాగొంతుక) : అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసకులుగా విచ్చేసినటువంటి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వ%శీ% ఏర్పడిన కాలంలోనే నరేంద్ర మోడీ విద్యారంగంలో కేంద్రీకరణ కార్పోరేటీకరణ, కషాయీకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో భాగంగా ఈ మధ్యకాలంలో ఎన్ టి ఏ లాంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదముద్ర వేసి పేపర్ లీకేజీ కావడం, అమ్ముకోవడానికి ప్రోత్సహించడం వలన నీటి పరీక్ష రాసిన 24 లక్షలకు పైగా విద్యార్థులకు అన్యాయం చేశారు అని వారన్నారు. నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాలు లీకేజ్ అరికట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలయింది. 2014 కేంద్ర బడ్జెట్లో విద్యకు 6% నిధులు కేటాయిస్తే 2024 వరకు 2.5 శాతానికి తగ్గింది పాఠ్యాంశాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పిరయాడిక్ టేబుల్స్ ని తీసివేయడం, మొగలుల చరిత్రను తొలగించడం లాంటి చర్యలు శాస్త్రీయ దృక్పదాన్ని హేతుబద్ధతను తుదమోటి%శీ%చడం జరుగుతున్నది. పాఠశాల విద్య పై 5ం3ం3ం4 పద్ధతిలో వ్యవస్థీకరించి పార్టీ ప్రణాళికలను పాఠశాల విద్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి దుష్పరిణామాలకు దారి తీసిన నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ, విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాపాలన పేరు మీద గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగిస్తుంది తన మేనిఫెస్టో లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి 7.3% మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అన్నారు ఈ అభ్యాసన సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన అనాలోచిత చర్యలు చేపడుతుంది. సుమారు 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసే బదులు బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అనీ ,ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యూనివర్సిటీ అనీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు అన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి ఏ ఐ ఫ్ డి ఎస్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు టింకటి కుమార్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ మార్త నాగరాజ్ పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి జవాజి శ్రీజిత్, అరుణ్ వేణు తదితరు పాల్గొన్నారు

# జూన్ 13 న ఎలిగేడు పోలీస్ స్టేషన్ ప్రారంభం...

## హామీ ఇచ్చిన విధంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశాం..






ఇచ్చిన మాట ప్రకారం ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్ ను ఈ నెల 13న ప్రారంభిస్తున్న సందర్భంగా స్థానిక ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐలు ప్రవీణ్, సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ సీఐ మరియు ఎస్ఐ లతో కలిసి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ఎలిగేడు మండలం ఏర్పడి 22 సంవత్సరాలు గడుస్తున్న స్థానిక ప్రజల అవసరాలకు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈనెల 13న జిల్లా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ యంత్రాంగంతో పోలీస్ స్టేషన్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్, మహిళ పోలీస్ స్టేషన్లను సైతం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలిగేడు మండల ప్రజలు వివిధ సమస్యల నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లేవారు అని ఈనెల 13 తో వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న అప్పటి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని ప్రస్తుతం తాము నాలుగు పోలీస్ స్టేషన్లను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 468 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి అర్హులకు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ మంజూరు కోసం ప్రతిపక్షంలో తాను మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దీక్షకు కూర్చోవడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లుగా ఇప్పుడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు మరియు ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయలదుర్గామాతను దర్శించుకున్న మెదక్ ఎస్పీ

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 9)సోమవారం మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది, వీరికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది శ్యామ్ రాజ్, సాయిబాబా పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది మరియు కొల్చారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద ప్రజలకు కాంగ్రెస్ పాలనలో ఇండ్లు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామంలో లబ్ధిదారునికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ కు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళు ్లగా ఎదురుచూసిన నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇళ్లతో సొంత ఇంటి కల నెరవేరుతుందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాపరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్వతం యాదగిరి, పస్తం పోశయ్య, సిరిపాటి రామదాసు, గంగరబోయిన మహేందర్, గంగారబోయిన ఐలయ్య, చింతల కర్ణాకర్ ,బాలరాజు ,నాగభూషణం, జనార్ధన్, పిన్నింటి బాపురెడ్డి, ఎద్దు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు కాళేశ్వరం ఏటీఎం ప్రాజెక్ట్...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

## పాల్గొన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి ,కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి







ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తున్న, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట, చిన్న రామ చర్ల, గోపాల్ నగర్, బచ్చన్నపేట ,అలింపూర్ గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, నేడు ఇండ్లు రాని వాళ్లకు మళ్లీ ఇండ్లు వస్తాయని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. కెసిఆర్ కు ఆ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం ప్రాజెక్టుగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి లక్షల కోట్లు దోచుకున్నారని అన్నారు. ఆనాడు ఉద్యమం సమయంలో జనగామ నియోజకవర్గం ప్రజల పోరాటం గొప్పదని పోరాటం చేసిన జనగామ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేశారని అన్నారు. ఒక ఆఫీస్ కు హుస్నాబాద్, ఒక ఆఫీస్ కు గజ్వేల్ ,ఒక ఆఫీస్ కు సిద్దిపేట, ఒక ఆఫీస్ కు సంగారెడ్డికి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని, జనగామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. జనగామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్ల నాగుల శ్వేతా వెంకన్న, శివరాజ్ యాదవ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుపు బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,మండల నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి,బాలకిషన్, పిన్నింటి నారాయణరెడ్డి .మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి. ఇజ్జగిరి రాములు, ఆరుగొండ పరశురాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకురి శ్రీనివాస్, అంబాల ఆగయ్య శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కోడూరి మహాత్మాచారి మండల నాయకులు గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్ .దిడిగా రమేష్, కూరాకుల రవి, పోతుల రాములు యాదవ్, పిన్నింటి బాపురెడ్డి, కళ్లెం రమేష్, పర్వతం యాదగిరి, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్, కోక్కలకొండ బాబు,వద్ది ఎల్లయ్య గంగారబోయిన ఐలయ్య, గంగరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టాలనా...

## విద్యుత్ అధికారులపై గరం అయిన కొమ్మూరి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం 11 కెవి విద్యుత్ షాక్ తో ఒకరు మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు వచ్చినప్పుడు ఇంటికి ఎర్త్ రావడం, కరెంటు వైర్లు తెగి పడడం లాంటివి జరగడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు ఏ ఈ, ఈ డి లతో చరవాణిలో మాట్లాడారు. ఆరు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు ఇష్టమేంట్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగిందని ఆ డబ్బులు కడితే అట్టి కరెంటు లైన్ ను తొలగించడం జరుగుతుందని వారు తెలియజేశారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బుడగజంగాలు, బహుజనులు అంత డబ్బును ఎట్లా కడతారు వారు పేదవారు. పేద ప్రజలు అంత డబ్బును చెల్లించలేరు కాబట్టిఆ డబ్బులను ప్రభుత్వ నిధులతో విద్యుత్తు లైను తొలగించాలని , ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టలనా అని వారిపై గరం అయ్యారు. రెండు నెలలలో విద్యుత్ లైన్ తొలగించాలని ఎక్కడికైనా సరే నేను వస్తానని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ ప్రజలు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రజల నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.